

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 123 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 03, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అక్రమార్కులకు.. అండ

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



To
The Register,
Kakatiya University.

Date: 21-11-2024

Sir,

Sub:- **Dr. Mamidala Istari his illegal, criminal, corruptions ,Trespasser and employees model code of conduct offences in his service requested to take serious action according to the inquiry.**

@@@

In witness of the presence of all the student organisations in view of the above subjects cited we would like to bring your kind notice Dr. Istari, Department of Zoology was participating in illegal activities by directly and indirectly he may also damaged the values of the education system in the university.

Enquiry is needed for a kind perusal of action.

*Verify the tabular sheet the service appointment of Dr. Istari and how it was tampered and verify the discriminations.

*No action has been taken when the committee reports it was long pending before the KU administration.

*(No 152/A2/KU/2022/COMM, Dt. 29-03-2022 including with the committee of Prof. David Dep. Geology).

*There are different cases that may be filed against Dr. Istari in PS KUC.

Dr. Istari creating nuisance, law and order problems by continuously writing the news in his own spot wise and other newspapers. (Ex. Mahanagaramlo).

We also demand that there is a one pamphlet was circulated in the university on the name of M. Ashok Kumar. We also request you to consider all the allegations which are made in the pamphlet by using them for dully conduct the inquiry in the matter for taking the kind and genuine serious action against Dr. Istari.

You are faithfully,
K. Sravan (DSA) state convener
cell No: 9640154590
R. Ranjith (PDSU) Dist. Gen. Secretary
cell No:- 9666879012
M. Rajesh (ULF) Dist. secretary
cell No:- 9912879626
B. Prashanth (BRSU) K.V. president
9701291053
[illegible] (TJSF) president (K.U)
9963603676

1

అవినీతిపరులకు అడ్డాగా మారుతున్న కేయూ

వారితోనే "అంట" కాగుతున్న వీసీ రిజిస్ట్రార్

అవినీతిపరులపై మీ "ప్రతాపం" ఏది

జైలుకు వెళ్లొచ్చిన "ఇస్తారు పై ఉండవా

విద్యార్థుల వినతి పత్రాలకు విలువనివ్వని వీసీ రిజిస్ట్రార్

ఏ.ఆర్ కోల శంకర్ పరిపాలనలో గోప్యంగా జరిగిన అక్రమాలు ఎన్నో..

ఇస్తారి హాస్టల్స్ అవినీతిపై వేసిన కమిటీ నివేదిక ఎక్కడ

ప్రతాప్ రెడ్డి ప్రతాపం కన్నా అక్రమార్కుల హవే జోరుగా నడుస్తుంది

నివేదికలన్నీ బుట్టదాకలేనా అక్రమార్కులపై చర్యలేవి

అమ్మాయిలను వేధించే వ్యక్తితో శ్రీవిద్య కేసు విచారణ సాగిస్తున్నారు

శ్రీవిద్య కేసులో నాన్సుడు ధోరణికి రిజిస్ట్రారే కారణం

శ్రీవిద్య మరణవాంగ్మూలాన్ని తప్పుపడుతున్న కేయూ ఆంటీ ర్యాగింగ్ కమిటీ


ఇస్తారి అక్రమ పదోన్నతిని సక్రమం చేసిన మల్లారెడ్డి

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను దగ్గరుండి పెంచి పోషిస్తున్నట్లుగా కేయూ వీసీ రిజిస్ట్రార్ల వ్యవహార శైలి పైపెచ్చుకు చేరిందని డాక్టర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. కేయూలో జరుగుతున్న అవినీతిపై అవినీతికి పాల్పడిన అధికారులతోనే కమిటీలు వేస్తూ నిజాయితీని చాటుకుం టున్నారని తెలిపారు. కేయూలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాలపై విద్యార్థి సంఘాలు జర్నలిస్టులు కలిసికట్టుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుంటే పోరాటాలు చేస్తున్న వ్యక్తులపై కేయూ అధికారులు కఠినంగా వ్యవహరిస్తుండటమే కాకుండా అనునాయ వర్గాలతో అన్ని రకాల దాడులు చేయిస్తున్నారని అలాంటి విషయాలపై జై భీమ్ సంస్థ నిరంతరంగా పోరాటాలు చేస్తూనే ఉందని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో మాజీ హాస్టల్

- మిగతా 2లో..



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
WARANGAL-506 009 (Telangana)

No. 251/A2/KU/2022/COMM-

Date:27/04/2022

**ORDERS**

Sub:- COMMITTEES – Constitution of a Committee to enquire into the allegations made against Dr. M. Estari, Former Director, KU Hostels in certain Newspapers and by student leaders of certain organizations – Change of its Chairperson – Modified Orders – Issued.

Ref: KU Orders No.152/A2/KU/2022/COMMT, dated 29/03/2022

**@**

A Committee under the Chairmanship of Prof.T.Manohar, Professor of History & Tourism Management & Member, Executive Council, KU, has been constituted regarding the subject matter, vide orders under reference cited. However, he expressed inability to be on the Committee to enquire into the allegations made against Dr.M.Estari, Former Director of KU Hostels, to the undersigned on phone.

As such, the Vice-Chancellor has accorded approval for nomination of Prof.K.David, Dean, Faculty of Science, Kakatiya University, Warangal as Chairperson on the Committee to enquire into the allegations made against Dr. M. Estari, Former Director, Kakatiya University Hostels, in place of Prof.T.Manohar, with immediate effect.

The Committee is requested to probe into the allegations made against the former Director of KU Hostels and submit its report within a week from the date of issue of these orders to the undersigned.

REGISTRAR

To
The Persons concerned.

Copy to:-
1. The Principal, University College, KU Campus.
2. The Finance Officer, KU.
3. The Director, KU Hostels.
4. The Deputy/Assistant Registrar (Accounts/Audit/KU Hostels), KU.
5. The Secretary to the Vice-Chancellor, KU.
6. All the Members of the above said Committee.
7. The Stack File.




## తెలంగాణలో.. 2 లక్షల కొత్త పెన్షన్లు

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

- హైదరాబాద్, జై భీమ్ న్యూస్

2



## తెలంగాణలో కరెంట్ షాక్‌తో చనిపోతే రూ.8 లక్షలు..

### ఛార్జీల పెంపు లేదు: టీ-ఈఆర్సీ కీలక నిర్ణయాలు




2

## విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా రెండు విమాన సర్వీసులు

2

## జూబ్లీహిల్స్‌లో వృద్ధ దంపతుల ఇంట్లో వజ్రాల ఉంగరాలు మాయం..

### కేర్‌టేకర్‌పై కేసు నమోదు




2

## తెలంగాణ ఎక్సైజ్ ఆదాయంలో సరికొత్త చరిత్ర..

### రూ.44,557 కోట్లు ఆర్జించిన శాఖ




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదాయంలో సరికొత్త రికార్డు సృష్టించింది. శాఖ చరిత్రలో తొలిసారిగా ఒక ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.44,000 కోట్ల మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖకు అన్ని మార్గాల ద్వారా కలిపి మొత్తం రూ.44,557 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఒకే ఏడాదిలో ఇంత భారీ మొత్తంలో ఆదాయం రావడం ఇదే ప్రథమం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.40,209 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. దీని ద్వారా ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం రూపంలో రూ.39,368 కోట్ల ఆదాయం లభించింది. వీటికి అదనంగా, రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజుల ద్వారా రూ.1,771 కోట్లు, 1,214 బార్ల ద్వారా రూ.549 కోట్లు వచ్చాయి. ఇక కొత్తగా ఏర్పాటు చేసిన దుకాణాల లైసెన్స్‌ల కోసం వచ్చిన దరఖాస్తుల రూపంలో నాన్-రిఫండబుల్ ఫీజు కింద మరో రూ.2,869 కోట్లు ఖజానాకు చేరాయి. గత ఏడేళ్ల కాలంలో ఎక్సైజ్ ఆదాయం రెట్టింపు కావడం గమనార్హం. 2018-19లో రూ.20,859 కోట్లుగా ఉన్న రాబడి, 2025-26 నాటికి రూ.44 వేల కోట్లను దాటింది. పరిమాణం పరంగా చూస్తే మద్యం (లిక్కర్) విక్రయాలు పెరిగినా, బీర్ల అమ్మకాలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదితో పోలిస్తే బీర్ల విక్రయాలు 9 శాతం తగ్గి 387.34 లక్షల కేసులకు పరిమితమయ్యాయి. 2025 డిసెంబరులో పంచాయతీ ఎన్నికలు, నూతన సంవత్సర వేడుకల కారణంగా రికార్డు స్థాయిలో రూ.5,051 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి.

## తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

## జూబ్లీహిల్స్‌లో వృద్ధ దంపతుల ఇంట్లో వజ్రాల ఉంగరాలు మాయం..

### కేర్‌టేకర్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్‌లో మరో చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వృద్ధ దంపతుల ఇంట్లో విలువైన వజ్రపు ఉంగరాలు మాయమయ్యాయి. ఇంట్లో నమ్మకంగా పనిచేస్తున్న కేర్‌టేకరే ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జూబ్లీహిల్స్‌లో నివసిస్తున్న వృద్ధ దంపతులు తమ ఇంట్లో కొన్ని వజ్రపు ఉంగరాలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఇంట్లో అంతా వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో, తమ వద్ద కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, నిందితుడిగా అనుమానిస్తున్న కేర్‌టేకర్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. చోరీకి గురైన వజ్రపు ఉంగరాల విలువ ఎంత అనేది ఇంకా తెలియరాలేదు.

## తెలంగాణలో కరెంట్ షాక్‌తో చనిపోతే రూ.8 లక్షలు..

### ఛార్జీల పెంపు లేదు: టీ-ఈఆర్సీ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఒకేసారి రెండు శుభవార్తలు అందించింది. రాష్ట్రంలో ఎవరైనా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ఈ ఏడాది కరెంట్ ఛార్జీల పెంపు ఉండబోదని స్పష్టం చేసి ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ఆర్డర్‌ను తాజాగా ఈఆర్సీ విడుదల చేసింది. ఇప్పటివరకు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తుండగా, దానిని మరో రూ.3 లక్షలు పెంచి రూ.8 లక్షలు చేసింది. ఈ పెంచిన పరిహారం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. బాధితుడి కుటుంబానికి రెండు నెలల్లోపే ఈ సొమ్మును అందించాలని, జాప్యం జరిగితే అందుకు గల కారణాలను లిఖితపూర్వకంగా వివరించాలని డిస్కంలను ఆదేశించింది. వినియోగదారుడి తప్పిదం వల్ల ప్రమాదం సంభవించినా ఈ పరిహారం వర్తిస్తుందని స్పష్టం చేయడం గమనార్హం. మరోవైపు ఈ ఏడాది కూడా పాత కరెంట్ ఛార్జీలనే కొనసాగించాలని ఈఆర్సీ నిర్ణయించింది. ఛార్జీల పెంపు ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది. దీంతో పాటు ఇళ్ల పైకప్పులపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్లాంట్ల వినియోగదారులకు ఊరట కల్పించింది. అదనపు యూనిట్ల వాడకంపై అధిక శ్లాబుల ప్రకారం వసూలు చేసిన అదనపు మొత్తాన్ని రాబోయే మూడు నెలల బిల్లుల్లో సర్దుబాటు చేయాలని డిస్కంలను ఆదేశించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ కొనుగోలుకు రూ.49,230 కోట్లకు, ఇతర వ్యయాలతో కలిపి మొత్తం రూ.64,950 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. అయితే, టీఎస్ఎన్‌పీడీసీఎల్, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌ల ఆదాయ, వ్యయాల మధ్య సుమారు రూ.15,106 కోట్ల లోటు ఏర్పడుతుందని ఈఆర్సీ అంచనా వేసింది. ఈ లోటును భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.14,000 కోట్ల ఆర్థిక సహాయం అందించడానికి అంగీకరించిందని తెలిపింది. మిగిలిన లోటును డిస్కంల రెగ్యులేటరీ ఆస్తిగా పరిగణించాలని సూచించింది.

## ఇక అమరావతికి తిరుగులేదు..

### రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది: సీఎం చంద్రబాబు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

రాజ్యసభలో గురువారం అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు.

# అక్రమార్కులకు 'అండ'

మొదటి పేజీ తరువాయి

డైరెక్టర్ ఎల్ పి రాజకుమార్ పై వేయబడిన కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సిన వీసీ రిజిస్ట్రార్ నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తుండడంతో అవినీతిపై వేయబడిన కమిటీ నివేదికను కనుమరుగు చేసే ప్రయత్నంలో అధికారులు ఉంటున్నట్లుగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.గతంలో మహిళా పరిశోధకురాలని వేధించి పలు రకాల వేధింపు సెక్షన్ల కింద క్రైమ్ నెంబర్ 154/2011 లో కేసు నమోదు చేయబడి జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ 2020 సంవత్సరం వరకు కనీసపు చర్యలు తీసుకోకపోగా హాస్టల్ డైరెక్టర్ పదవి కట్టబెట్టి ఐదు సంవత్సరాలు హాస్టల్ డైరెక్టర్ గా కొనసాగింపజేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పనట్లు అక్రమాలకు పాల్పడినట్లు తెలిసినప్పటికీ ఏమాత్రం చర్యలు తీసుకోకపోగా అతడు హాస్టల్స్ లో కొనసాగించిన అవినీతి అక్రమాలపై కేయూ రిజిస్టర్ కార్యాలయం లెటర్ నెంబర్ 251/ఎ2/కేయూ/2022/సిఓఎమ్ఎమ్ దివి 27/04/2022 నాడు జియాలజీ విభాగ ఆచార్యులు కే. డేవిడ్ ఆధ్వర్యంలో కమిటీ వేయగా కమిటీ నివేదిక సమర్పించి ఇంచుమించు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కేయలో నివేదిక లేకుండా చేసి చర్యలు నుండి తప్పించుకుంటూ కాకతీయ విశ్వవిద్యాలయంలో తనను ఎవరు ఏం చేయలేరనే సాంకేతాన్ని సభ్య సమాజానికి సవాల్గా విసురుతున్నట్లుగా కేయూ వీసి రిజిస్ట్రార్ అతన్ని ఏం చేయలేరు అనేది పైగా పదవులు కట్టబెడుతూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.దివి 21/11/2024నాడు అన్ని విద్యార్థి సంఘాలు ఆధారాలతో కూడిన వినతిపత్రంతో ప్రస్తుత వీసి ఆచార్య ప్రతాపరెడ్డికి ఇస్తారుపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించినప్పటికిని విద్యార్థుల సమర్పించిన వినతి పత్రాన్ని రిజిస్ట్రార్ చెత్తబుట్టలో పారవేసి బోనస్ గా స్టూడెంట్ డీన్ ఎఫైర్స్ పదవిని కట్టబెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఇస్తారి అనే వ్యక్తిపై కేయూ పోలీస్ స్టేషన్లో మాజీ ప్రిన్సిపాల్ జంతు శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్యులు ఆచార్య రవీందర్ రెడ్డికి సంబంధించిన ప్రిన్సిపాల్ సంతకాన్ని ఫోర్జరీ చేశాడని కేసు నమోదు చేయబడినట్లు తెలిసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.సాక్షాత్తు ఇస్తారీ గురువు ఆచార్య కృష్ణారెడ్డి తనపై అప్పుడు అభియోగాలు మోపాడని యూజీసీకి ఉత్తరాలు రాశాడని కేయూ పోలీస్ స్టేషన్లో చీటింగ్ ఫోర్జరీ క్రిమినల్ కేసు నమోదు అయినట్లు విశ్వవిద్యాలయ అధికారులకు తెలిసినప్పటికిని కనీసం పట్టించుకోకపోగా అతని ఆగడాలకు అతని అరాచకాలకు అతని అవినీతికి అతని అక్రమాలకు నేటికీ సహకరిస్తూనే ఉన్నారని పైగా అదే పోలీస్ స్టేషన్లో పలు రకాల కేసులు నమోదు చేయబడినట్లుగా విద్యార్థి సంఘాలు తీవ్రంగా ధ్వజమెత్తుతున్నప్పటికీ అధికారులు మాత్రం కేయూలో కొనసాగే ప్రతి అవినీతికి ప్రతి అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఇలాంటి వ్యక్తిని విశ్వవిద్యాలయం నాశనంలో పాలి భాగస్తుని చేస్తూ పెంచి పోషిస్తున్నారని తీవ్రంగా హెచ్చరిస్తున్నారని అన్నారు.అదే పనిగా కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న అవినీతి అక్రమాల పరంపర వెనకాల గణిత శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్యుడు మల్లారెడ్డి విపరీతమైన రాజకీయాలు చేస్తున్నాడని గతంలో రిజిస్ట్రార్ గా ఉండి పలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాల నిర్వహించాయని తెలిపారు.గతంలో ఫార్మసీ, విద్యా విభాగం, డిగ్రీ పీజీ కళాశాలలకు సంబంధించిన ప్రైవేట్ కాలేజీల ,అనుమతులలో రెన్యువల్స్ లలో వెరిఫికేషన్ స్టూడెంట్ డెవలప్మెంట్ ఫీజులలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వాటి లెక్కలన్నీ బయటకు రావాల్సి ఉందని గుర్తు చేశారు.విద్యా విభాగానికి చెందిన డీల్ పదవి విరమణ పొందిన ఆచార్యుడు రామ్ నాథ్ కిషన్ ను కొన్ని సంవత్సరాల కాలం పాటుగా డీనుగా కొనసాగిస్తూ బి.ఎడ్ కళాశాలల అనుమతులలో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డారని వాటిపై వేయబడిన కమిటీలలో వాటి ఆధారాలను ఎక్కడ పొందుపరచకుండా జాగ్రత్త పడ్డట్లుగా పైగా అతన్ని నేటి వరకు డీన్గా కొనసాగిస్తూ పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ గా పదవి చేపట్టగానే పాతవి పదవి ముగుస్తున్న సందర్భంలో ఏకంగా 62 ఆర్డర్స్ తీసాడని అవన్నీ అక్రమాలేనని వాటిపై క్షేత్రస్థాయి విచారణ జరగాలని గుర్తు చేశారు. సుమారుగాప్రత్యేకంగా అతడు డీన్ గా వ్యవహరిస్తూ ఇస్తారికి పదోన్నతిని ఇవ్వకుండా ఇస్తారి సమర్పించిన పత్రాలపై నిక్కార్సైన నివేదికను రాసి పాలకమండలి సమావేశంలో పదోన్నతిని తిరస్కరిస్తూ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని మినిట్స్ లో రాసినప్పటికీ వాటిని పక్కనపెట్టి రిజిస్ట్రార్ పదవి రాగానే తనే స్వయంగా పదోన్నతి కొరకు ఇస్తారి వద్ద నుండి వ్యక్తిగత వినతిపత్రం తీసుకొని పాలకమండలి సభ్యులను తెలంగాణ ఉన్నత విద్య కార్యదర్శిని తప్పుతోవ పట్టిస్తూ బై నేమ్ సర్కులర్స్ పేరు మీద పాలకమండలి సభ్యులతో మినిట్స్ పై సంతకాలు చేయించి 22 నెలల తర్వాత ఆచార్య పదవిని కట్టబెట్టి విశ్వవిద్యాలయంలో అక్రమాలు అంటే ఎలా ఉంటాయో చేసి నిరూపించాడని అది కూడా ప్రస్తుత వీసి ప్రతాప్ రెడ్డి పరిపాలనలో జరగడం అక్రమాలకు అండగా కేయూ పరిపాలన నడుస్తున్నట్లుగా అన్ని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించాయన్నారు.వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రస్తుత అధికారులు కాకతీయ విశ్వవిద్యాలయంలో నేటికీ అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తూనే ఉన్నారని కేయూలో నిర్వహించబడుతున్న అన్ని రకాల కమిటీలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు.ఏ ఆర్ కోల శంకర్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమమైన పద్ధతిలో 34 సంవత్సరాల తర్వాత లా అడ్మిషన్ పొందుకోవడమే కాకుండా పరీక్ష కూడా పూర్తిచేసి కోర్సుకు సంబంధించిన ధ్రువపత్రాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాడని ఇట్టి ప్రక్రియ పూర్తిగా అక్రమం తెలిసినప్పటికీ వీసీ రిజిస్ట్రార్లు ఏఆర్ కోలశంకర్ కు బహిరంగంగానే సహకరిస్తూ వాళ్ల నిజాయితీని కనపరుస్తున్నారని తీవ్రంగా అవహేళన చేశారు. కేయూకు సంబంధించిన సెక్యూరిటీ టెండర్ 2024లో పదవీకాలం ముగియడంతో ఇన్చార్జి పేరు మీద నేటికీ అదే సంస్థను కొనసాగిస్తూ సెక్యూరిటీ ఉద్యోగుల జీవితాలను బుగ్గిపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని వాళ్లకు చాలీచాలని జీతాలను చెల్లిస్తూ వాళ్ల జీవితాలను ఆగం చేస్తున్నారని మొత్తం మీదుగా అధికారులకు నచ్చిన కాడ నియమ నిబంధనలతో పని లేకుండా తీవ్రమైన అవినీతి అక్రమాలను కొనసాగిస్తూ నచ్చని కాడ ఇది నిజమైన సమస్యను తెలిసినప్పటికీ కఠినమైన ఆంక్షలు కట్టబెడుతూ సమస్యల పరిష్కారానికి విపరీతమైన జాప్యం చేస్తూ కరుడుగట్టిన అక్రమాలు అన్నింటిని కనురెప్ప పాటలు చేస్తున్నారని కేవలం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఇంత పెద్ద స్థాయిలో అవినీతి అక్రమాలు పెరిగిపోతుండడం విశ్వవిద్యాలయ భవిష్యత్తు ఏమైపోతుందో విద్యార్థులు తీవ్రమైన మనోవేదనకు లోనవుతూ భయాందోళనలకు గురవుతున్నారని గుర్తు చేశారు.భయంకరమైన అక్రమాలు అన్నిటికీ భయంకరమైన అవినీతి పనులకు దగ్గరుండి ఉత్తర్వులతో కూడిన ఆర్డర్లను తీస్తున్న అధికారులకు విద్యార్థుల సమస్యలు అనేసరికి తీవ్రంగా మొండికేస్తూ చివరకు ప్రాణాలు తీసుకునే పరిస్థితిని తీసుకొస్తున్నారని హెచ్చరించారు.అధికార పదవి మహా ఎక్కువ అంటే రెండు అంతకన్నా మించి మూడు సంవత్సరాల కాలం పాటు ఉంటుందేమో గాని అధికారులు నిర్వహిస్తున్న పరిపాలన విశ్వవిద్యాలయాన్ని 10 ఏళ్ల పాటు వెనక్కి నెడుతుందని అందులో భాగంగా యూనివర్సిటీలో అందినంత దోచుకోవడం అవకాశాన్ని బట్టి అక్రమాలు చేయడం క్షేత్రస్థాయిలో పెరిగిపోతుందని దానికి అంతటికి ప్రధాన కారణం అక్రమార్కులతో పరిపాలన కొనసాగిస్తున్న వీసీ రిజిస్ట్రార్లదే బాధ్యత అంటూ తీవ్రంగా మండిపడ్డారు.కేయూలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సు చదువుతూ వేధింపులకు గురై దాడికి గురై ఆత్మహత్య చేసుకుని మరణించిన శ్రీవిద్య కేసు పై కాకతీయ విశ్వవిద్యాలయంలో ఒక వ్యక్తి యూజీసికి మెయిల్ పెట్టడం తద్వారా యూజీసీ కేయూ అధికారులను ఏఆర్సి (ఆంటీ ర్యాగింగ్ కమిటీ)కమిటీ విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఆంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్కు మెయిల్ ద్వారా తెలియజేయగా ప్రస్తుతం కేయూలో రెండు రోజులపాటు ఆంటీ ర్యాగింగ్ కమిటీ విచారణ నిర్వహిస్తుందని కమిటీకి చైర్మన్గా వ్యవహరిస్తున్న రిజిస్ట్రార్ పక్కన తప్పుకొని అమ్మాయిని వేధించి జైలుకు వెళ్లి వచ్చిన కీచకునిచే విచారణ జరిపిస్తూ ఆగ మేఘాల మీద ర్యాగింగ్ జరగలేదని నిరూపించడం కోసం పడుతున్న ప్రయాస మామూలుగా లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.కమిటీలో ఉన్న ప్రతి సభ్యునికి కూతుర్లు ఉన్నారని మర్చిపోవద్దు అంటూ హెచ్చరించారు.ప్రాథమిక చర్యలు చేపట్టాల్సిన రిజిస్ట్రార్ ఇంతకుముందు కేయూ కాలేజ్ ప్రిన్సిపాల్ తో వేసిన కమిటీని వారు సిద్ధపరచిన నివేదికను దగ్గర పెట్టుకొని షీల్డ్ కవర్లో భద్రపరుస్తూ చర్యలు ఎక్కడ తీసుకోవాల్సి వస్తుందేమోనని దాన్ని భద్రంగా దాచిపెట్టినట్లు శ్రీవిద్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారని తెలిపారు.ఏ అధికారికైనా అధికార పదవి అనేది వ్యవస్థను బాగు చేయడానికి వ్యవస్థను బలోపేతం చేయడానికి వ్యవస్థను అభివృద్ధి పరచడానికి దోహదపడేలా ఉంటుంది గానీ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నత అధికారుల పదవులు విశ్వవిద్యాలయ నాశనానికి అవినీతి అక్రమాలు పెంచి పోషించడానికి ప్రశ్నిస్తున్న విద్యార్థులను అణిచివేయడానికి వార్తలు రాస్తున్న జర్నలిస్టులను బూతులు తిట్టించడానికి క్షేత్రస్థాయిలో ఉపయోగపడుతున్నాయని దీనిని బట్టి చూస్తే అధికారులకు పదవులపై ఎంత వ్యామోహం పెరిగిపోతుందో గమనించాల్సిన అవసరం ఉందన్నారు.అధికారులే తప్పులు చేస్తూ అధికారులే అవినీతి అక్రమాలను ప్రేరేపిస్తూ పెంచి పోషిస్తూ ప్రశ్నిస్తున్న వ్యక్తులపై కేసులు పెట్టిస్తుండడం కేవలం పైస సంపాదనలో భాగమేనంటూ తీవ్రంగా విమర్శించారు.

**ప్రతాప్ రెడ్డి ప్రతిభ "పై" తీరని మచ్చ.**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అకాడమిక్ పరంగా గానీ అడ్మినిస్ట్రేషన్ పరంగా గాని అన్ని రకాల పదవులను చేసి తనదైన శైలిలో ముద్ర వేసుకున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఉపలపతి ఆచార్య కే. ప్రతాపరెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీగా కొనసాగుతూ అవినీతి అక్రమాలను దగ్గరుండి చూస్తూ కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేడు అనేది స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా విద్యార్థి సంఘాలు చాలా సందర్భాల్లో గుర్తు చేస్తున్నారు.తనకున్న వ్యక్తిగత ప్రతిభను పరిపాలన అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని మాత్రమే కేయూ వీసీగా అవకాశం లభించిందని దానిని మర్చిపోయి తన చుట్టూ తిరిగే అవినీతి అక్రమార్కులను కనీసం మందలించకుండా మౌనాన్ని ప్రదర్శిస్తూ అధికార పదవిని సాదాసీదాగా కొనసాగిస్తుండడం పరిపాలన అంశాల పరమైన నిర్ణయాలలో ఏకపక్ష లాభం జరుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయంలో అవినీతి అక్రమార్కులకే పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చబడుతుందని విద్య సంక్షేమానికి విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ లేకుండా పోతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.హైదరాబాదు ఉస్మానియాలో మెరిసిన ప్రతాపరెడ్డి కేయూలో అవినీతి అక్రమార్కులకు ఎందుకు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలతో పాటు ప్రభుత్వంలో కూడా పెద్ద ఎత్తున చర్చ నడుస్తుందని తెలిపారు.కేయూ భూముల కబ్జాల విషయానికి వస్తే కేయూ డెవలప్మెంట్ అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి సుమారు నాలుగు సంవత్సరాలుగా పదవిలో కొనసాగుతూ పోలీసు ఉన్నతాధికారులకు గాని ప్రభుత్వ ఉన్నతాధికారులకు గాని హైడ్రాకు గాని కబ్జాలపై లేఖలు రాయకపోవడం వందలసార్లు విద్యార్థులు ప్రజాసంఘాలు జర్నలిస్టులు గుర్తు చేస్తున్నప్పటికిని పట్టించుకోనట్టుగా వ్యవహరిస్తూ పైగా భూకబ్జాదారులతోనే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాడని కేయూలో కొత్త రకమైన పాలనకు తెరలేపుతున్నట్లుగా ఉందని భావించాల్సి ఉందన్నారు.తన పదవి కాలం పూర్తయి అన్టిల్ ఫర్దర్ ఆర్డర్ పైన రెండున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికి ఇప్పటివరకు అక్రమ నిర్మాణాలపై కొరడ జరిపించింది లేదు ప్రహరీ గోడకు ఇటుక పెల్ల పెట్టింది లేదనే విధంగా తన వైఖరి స్పష్టంగా తెలియజేసిందన్నారు.పైగా సంవత్సరాల కాలం పాటుగా విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు ప్రజాసంఘాలు జర్నలిస్టు సంఘాలు కాకతీయ విశ్వవిద్యాలయ భూములపై పోరాటాలు చేస్తూనే ఉన్నాయని గుర్తు చేస్తూ భూములు రక్షించాల్సిన అధికారులు ఏమో అమ్ముడుపోతుండగా ప్రశ్నిస్తూ పోరాటాలు చేస్తున్న జర్నలిస్టులు పోరాటాలతో నలిగిపోతున్నారని తీవ్రంగా మందలించారు.ప్రభుత్వానికి పట్టింపు లేదు ప్రభుత్వ అధికారులకు పట్టింపు లేదు విశ్వవిద్యాలయ అధికారులకు పట్టింపు లేదు పైగా భూకబ్జాదారులు ప్రజాప్రతినిధులతో పైరవీలు చేసుకుంటూ ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎగబాకుతున్నప్పుడు భూములను రక్షించే నాధుడు మళ్ళీ పుట్టలేదంటూ విశ్వవిద్యాల అధికారుల తీరు పట్ల తీవ్రంగా ధ్వజమెత్తారు.ప్రభుత్వం స్పందించి కేయూలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై భూకబ్జాలపై విద్యార్థుల పట్ల జరుగుతున్న అన్యాయాలపై క్షేత్రస్థాయి కమిటీ వేసి నివేదిక తెప్పించుకొని వాటి ఆధారంగా కఠినంగా శిక్షిస్తే తప్ప విద్యార్థులకు న్యాయం జరగదని దానితోపాటు అధికారుల మొండివైఖరి వల్ల శ్రీవిద్య లాంటి విద్యార్థినిలు ఇంకా ఎంతమంది బలి కావాల్సి వస్తుందేమోనని విశ్వవిద్యాలయం మదన పడుతుందన్నారు.

## విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా రెండు విమాన సర్వీసులు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించే వారికి శుభవార్త. ఈ రెండు నగరాల మధ్య విమానయాన సేవలు మరింత విస్తృతం కానున్నాయి. కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నట్లు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ సర్వీసులను నడపనున్నట్లు ఆయన వెల్లడించారు. మొదటి సర్వీసు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ విమానం ప్రతిరోజూ ఉదయం 6:05 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి 7:10 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరిగి విజయవాడ నుంచి ఉదయం 7:30 గంటలకు బయలుదేరి 8:40 గంటలకు హైదరాబాద్‌లో దిగుతుంది. ఇక, రెండో సర్వీసు ఈ నెల 17 నుంచి అందుబాటులోకి వస్తుంది. ఈ విమానం ఉదయం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 11:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని డైరెక్టర్ వివరించారు. ఈ కొత్త సర్వీసుల్లో ప్రయాణ చార్జీలు రూ.4,000 నుంచి రూ.8,000 మధ్య ఉంటాయని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉడాన్ పథకం ద్వారా ప్రధాన నగరాల మధ్య విమానయాన అనుసంధానం పెరుగుతోందని, దీనిలో భాగంగానే రాష్ట్రంలోని కడప, కర్నూలు విమానాశ్రయాలను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

# వరంగల్ రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం





**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు గా విష్ణుకాబ్రా ఉపాధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు జాయింట్ సెక్రెటరీ బలబద్ర రాము కోశాధికారి హనుమంతరావు ప్రమాణ స్వీకార కార్యక్రమం 02 ఏప్రిల్ 2026 (గురువారం) ఉదయం 9 గంటలకు విల్లా ప్రాంగణంలోని దేవాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు మాట్లాడుతూ, విల్లా వాసుల సమస్యల పరిష్కారం, సాధారణ వసతుల మెరుగుదల, పారదర్శక వ్యవస్థ, మరియు సౌహార్ద వాతావరణం కోసం కృషి చేస్తామని వెల్లడించారు.రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, విధివిధానాలను నిష్ఠగా పాటిస్తాము సంఘ అభివృద్ధి, శ్రేయస్సు, సాఫల్యం కోసం పారదర్శకతతో, నిజాయితీతో పనిచేస్తాము సభ్యుల హక్కులు, అభిరుచులను గౌరవిస్తూ, అందరి అభిప్రాయాలను సమానంగా పరిగణిస్తాము.ఎవరి మీదా పక్షపాతం, అన్యాయం లేకుండా సేవ చేయడానికి కట్టుబడి ఉంటాము సంఘ ఆస్తి, నిధులు, రికార్డులను జాగ్రత్తగా, బాధ్యతతో నిర్వహిస్తాము సంఘ ఏకతా-సమన్వయాన్ని కాపాడుతూ, శాంతి--శ్రేయస్సును పెంపొందిస్తాము మా పదవిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించము మకు అప్పగించిన బాధ్యతలను శ్రద్ధగా, సమర్థవంతంగా నిర్వర్తిస్తాము. ఈ కార్యక్రమానికి సంపత్ రావు,పెంచలయ్య ,అజయ్ రఘువీర్ ,పూర్ణ చందర్ ,సదానందం ,శ్రీనివాస్ ,సోమ వేణు ,బేతిరాజు విల్లా వాసులు, పెద్దలు పాల్గొని కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. ఎన్నికైన కార్యవర్గానికి సహకరించిన విల్లా యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం విజయవంతం







**గ్రామాభివృద్ధి, సైబర్ భద్రత, మత్తు నిర్మూలనపై సమగ్ర అవగాహన**

**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని నాగారం గ్రామంలో కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన 99 రోజుల ప్రగతి పథం'లో భాగంగా నిర్వహిస్తున్న ఈ శిబిరం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంచుతోంది. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధికా తిప్పాణి సమర్థవంతమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారు. శిబిరం మూడవ రోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాభివృద్ధి దిశగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవలను ఆమె ప్రశంసిస్తూ, నాగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా డా. రాధికా తిప్పాణి ఆధ్వర్యంలో "మత్తు పదార్థాల నిర్మూలన"పై అవగాహన ర్యాలీ మరియు పోస్టర్ ప్రదర్శన నిర్వహించబడింది. గ్రామ వీధుల్లో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో మంచి స్పందనను రేకెత్తించింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన ఎస్సైలు చరణ్, ప్రవీణ్, హసన్‌పర్తి ఎస్సై రవి పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులను లక్ష్యంగా చేసుకుని జరిగే రుణ మోసాలు, విద్యార్థులను మోసం చేసే నకిలీ ఉద్యోగ అవకాశాలు, సోషల్ మీడియాలో జరిగే బ్లాక్‌మెయిల్ వంటి నేరాలపై వివరించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంకా నాగారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, భద్రతపై చైతన్యం పెంపొందించడంలో ఈ శిబిరం ముఖ్యపాత్ర పోషిస్తోంది. మొత్తంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామాభివృద్ధి, ఆరోగ్యం, భద్రత, మత్తు నిర్మూలన, సైబర్ భద్రత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తూ విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామ ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది.




# స్విమ్మింగ్ పూల్‌లో తల్లి, ఇద్దరు కుమార్తెల అనుమానాస్పద మృతి

**ఘటనపై సీపీ సన్‌ప్రీత్ సింగ్ తీవ్రంగా స్పందన**

**వరంగల్, ఏప్రిల్ 02, 2026 (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తల్లి, ఆమె ఇద్దరు కుమార్తెలు స్విమ్మింగ్ పూల్‌లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తీవ్రంగా స్పందించి, కేసును అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించారు. గురువారం ఆయన స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులతో కలిసి దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల అసలు కారణాలను శాస్త్రీయ ఆధారాలతో నిర్ధారించాలని, ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా సమగ్రంగా విచారణ జరపాలని సీపీ అధికారులను ఆదేశించారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలను త్వరితగతిన వెలికితీయాలని సూచించారు. పోలీసులు కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# ఏప్రిల్ నెల మహానీయుల మాసంగా పాటించాలి

**ఎమ్మెల్యే నాయిని కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ**

**డైరీ ఆవిష్కరణలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**




**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే,ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల జయంతులను పురస్కరించుకుని ఏప్రిల్ మాసాన్ని మహానీయుల మాసంగా పాటించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిని కోరారు, ఏప్రిల్ నెల మహనీయుల మాసం సందర్భంగా ఈరోజు కేవీపీఎస్ అనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిచే కెవిపిఎస్ డైరీ ని ఆవిష్కరింపజేసి, డైరీ అందించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ సమాజంలో కుల వివక్షత, అంటరానితనం వంటి వివక్షత రూపాలు ఉన్నాయని, ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా వాటిని కఠినంగా అమలు చేయకపోవడం వలన ఈరోజు లిఎస్సీ ఎస్టీ ల పై దాడులు వివక్షత రూపాలు కొనసాగుతున్నాయని, వారి అభివృద్ధికి బడ్జెట్లో కేటాయిస్తున్న అంకెల ప్రకారం ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు ఆ నిధుల్ని దారి మళ్ళించడం వలన వారు అభివృద్ధి చెందడం లేదని, సమాజంలో ఓవైపు వివక్షత, మరోవైపు ఆర్థికంగా వెనుకబాటుతనం, రాజకీయ నైపుణ్యం లేనటువంటి దళితులు నేటికీ చిన్న చిన్న పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని వారి అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో కూడా కుల దురంహకార హత్యలు అనేకం జరిగాయని నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్న, నీకు దళిత సంఘాలు నిందితులను శిక్షించాలని చట్టాలను కఠినంగా అమలు చేయాలని అనేక విధాలుగా పోరాటాలు చేసిన ఈ ప్రభుత్వాలు దళితుల పక్షాన సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఈ విధానాన్ని మార్చాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై అనేక విధాలుగా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని బిజెపి కేంద్ర ప్రభుత్వం తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ కను సన్నల్లో మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా ఈ విధంగా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని యదేచ్ఛగా దాడులు చేయిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఈ దళిత వ్యతిరేక విధానాలపై మరో పోరాటానికి దళితులందరూ సిద్ధం కావాలని, ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా పాటించాలని మహనీయుల జయంతులను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని, జయంతులు నిర్వహించడం వదిలేయడం కాక మహనీయులు ఆశించిన కుల మత వర్ణ వర్గ విభేదాలు లేనటువంటి సమసమాజ స్థాపనకు ప్రభుత్వాలు కృషి చేయాలని అప్పుడు మాత్రమే ఆ మహానీయులకు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ఏప్రిల్ మాసాన్ని మహానీయుల మాసంగా పాటించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తామని, మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రేణుకుంట్ల చందర్, కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఇస్లావత్ రవీందర్ పాల్గొన్నారు.

# పోలీస్ జిమ్ సెంటర్‌ను సందర్శించిన సీపీ

**సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**



**వరంగల్, 02 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ జిమ్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గురువారం అధికారులతో కలిసి సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిమ్ సెంటర్‌లో ఉన్న వ్యాయామ పరికరాల పరిస్థితి, వాటి వినియోగం, నిర్వహణ విధానాలపై సమగ్రంగా ఆరా తీశారు. జిమ్‌లో ఏర్పాటు చేసిన ట్రెడ్‌మిల్స్, వెయిట్ ట్రైనింగ్ పరికరాలు, కార్డియో యంత్రాలు తదితర సదుపాయాలను పరిశీలించిన సీపీ, పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సదుపాయాలు కీలకమని పేర్కొన్నారు. పోలీస్ విధుల్లో నిరంతరం శారీరక, మానసిక ఒత్తిడి ఎదుర్కొనే సిబ్బందికి వ్యాయామం ద్వారా శక్తి, దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది అవసరాలకు అనుగుణంగా మరింత ఆధునిక జిమ్ పరికరాలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో ఈ విషయంపై చర్చించారు. జిమ్ సెంటర్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రతి సిబ్బంది రోజువారీ వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇక జిమ్ నిర్వహణ, శుభ్రత, పరికరాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. సిబ్బంది ఆరోగ్యం మెరుగుపడితే సేవల నాణ్యత కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ Jai Bheem POWER OF PEOPLE

## శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన ఉప కమిషనర్ రామాల సునీత

## ప్రత్యేక పూజలు, ఆలయ నిర్వహణపై సమీక్ష





**కొట్టకొండ, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయాల అభివృద్ధి, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వరంగల్ జోన్ ఉప కమిషనర్, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామాల సునీత గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు అర్చకులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న నిత్య కార్యక్రమాలు, పూజా విధానాలు, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పరిశుభ్రత, క్రమశిక్షణ, భక్తుల రద్దీ నిర్వహణ వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీత ప్రశంసిస్తూ, భక్తుల సేవలో మరింత కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్, అర్చకులు వినయ్, సందీప్, శివకుమార్, వీరభద్రయ్య, శశాంక్ పాల్గొన్నారు. అలాగే ఆలయ సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో సాఫీగా కొనసాగింది.

## కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు సిసిటి దామెర ప్రకాష్‌కు ఘన వీడ్కోలు



**హన్మకొండ, 02 ఏప్రిల్ 2016(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) స్పోర్ట్స్ బోర్డులో సిసిటిగా సేవలందించిన దామెర ప్రకాష్ పదవీ విరమణ సందర్భంగా ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఈ నెల 31-03-2026న పదవీ విరమణ పొందగా గురువారం రోజున స్పోర్ట్స్ బోర్డులో వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫ్. వై. వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌కు శాలువాతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. దామెర ప్రకాష్ సుమారు 36 సంవత్సరాలపాటు వివిధ విభాగాల్లో సేవలందించి, చివరగా కేయూ స్పోర్ట్స్ బోర్డులో తన సేవలను ముగించారు. కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, యూనివర్సిటీ కాలేజ్ క్యాంపస్ ఫిజికల్ డైరెక్టర్ డా. కుమార్, స్పోర్ట్స్ బోర్డు సిబ్బంది రవికుమార్ (సూపరింటెండెంట్), భూపాల్, ప్రవీణ్, యుగేందర్, సునీల్ (గ్రౌండ్ బాయ్స్) తదితరులు పాల్గొన్నారు. ప్రకాష్ సేవలు సంస్థకు మార్గదర్శకంగా నిలిచాయని, ఆయన భవిష్యత్తులో సుఖసంతోషాలతో ఉండాలని ప్రొఫ్. వెంకయ్య ఆకాంక్షించారు.

# నాగారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
**సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు**
**బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి**





**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ నాగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. గురువారం హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గీతంతో కార్యక్రమం ప్రారంభించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పింఛన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు విస్తృతంగా లబ్ధి చేకూరుతోందన్నారు. ఒక్కో గ్రామానికి సుమారు 35కు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతున్నాయని, నాగారం గ్రామంలోనే 800 విద్యుత్ కనెక్షన్లు ఉండగా గృహజ్యోతి పథకం ద్వారా రూ.63 లక్షల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం కలిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న సమస్యలను సర్పంచ్ ముందుండి పరిష్కరించాలని ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యతను వివరించిన కలెక్టర్, మహిళలు ప్రతి నెల సమావేశాలు నిర్వహించి రుణాలు, గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చించాలని సూచించారు. ప్రస్తుతం బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని, వారు రుణాలను సమయానికి చెల్లిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఆదర్శ గ్రామం అంటే కేవలం మౌలిక వసతులు మాత్రమే కాకుండా, పోషణలోపం లేని పిల్లలు, క్షయవ్యాధి రహిత గ్రామం, రక్తహీనత లేని గర్భిణీలు ఉండాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా కట్టడి చేయాలని, బాలికలను ఉన్నత విద్యవైపు ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యను కొనసాగించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. గ్రామానికి చెందిన తోట ప్రవీణ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పేదలకు ఇవి ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య, జిల్లా హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ సుమన వాణి, విద్యుత్ శాఖ ఎడి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగ్రుకత దివస్ సందర్భంగా వరంగల్‌లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

**పెరుగుతున్న సైబర్ మోసాలపై పోలీసుల హెచ్చరికలు**
**డిజిటల్ భద్రతకు ప్రోత్సాహం**




**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. సైబర్ జాగ్రుకత దివస్ సందర్భంగా టీజీసీఎస్బి డైరెక్టర్ ఆదేశాల మేరకు సీసీపీఎస్ వరంగల్ సిబ్బంది పలు ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేశారు. చఆన్లైన్ బట్ అన్ ఆఫరైడ్ అనే ట్యాగ్‌లైన్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా సురక్షితమైన, నమ్మకమైన, భయంలేని డిజిటల్ వినియోగంపై ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు వెల్లడించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు చేసి డబ్బులు వసూలు చేయడం, నకిలీ పెట్టుబడుల ద్వారా ఇన్వెస్ట్మెంట్ మోసాలు, రిమోట్ యాక్సెస్ యాప్‌ల ద్వారా మొబైల్, బ్యాంక్ ఖాతాలపై నియంత్రణ సాధించడం, కేవైసి అప్‌డేట్ పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నగరం గ్రామసభ, ప్రభుత్వ పాఠశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగరం గ్రామసభలో హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సీసీపీఎస్ ఎస్ఐ చరణ్ కుమార్ సైబర్ మోసాల విధానాలు, నివారణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎంపీడీఓ సుమనవాణి, తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్, లావణ్య సంతోష్ గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే నగరం ప్రభుత్వ హైస్కూల్లో ఎస్ఐ చరణ్ కుమార్, పీసీ ప్రవీణ్, హసన్‌పర్తి పోలీసులు, కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్పర్క్ క్లబ్ సభ్యులతో కలిసి సుమారు 100 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. వరంగల్ పాలిటెక్నిక్ కాలేజీలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పీసీ కిషోర్ కుమార్ సుమారు 200 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కాకతీయ మహిళా డిగ్రీ కాలేజీలో ఎస్ఐ శివ, సుబేదారి డబ్ల్యూఎస్ఐ, సైబర్ వారియర్‌లతో కలిసి మరో 200 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు ఇవ్వవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లను ధృవీకరించకుండా స్పందించవద్దని హెచ్చరించారు. తెలియని లింకులను క్లిక్ చేయడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఝఎవతీఝతీఱఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం ద్వారా మాత్రమే మోసాల నుండి రక్షణ సాధ్యమని, ప్రజలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పింగిళి విద్యార్థులకు వైద్య సహాయం అందించడం తన అదృష్టం

**డా. గోదా విష్ణు వర్ధన్ రెడ్డి**




**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

నాయిని విశాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) కార్యక్రమాల భాగంగా పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ మెడికల్ ఏజెన్సీస్‌కు చెందిన రాజేందర్ రెడ్డి అందించిన లక్ష రూపాయల విలువైన మందులను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. బి. చంద్ర మౌళి మాట్లాడుతూ నాయిని విశాల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. సమాజ సేవలో ఈ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశాల్ ఫౌండేషన్ బాధ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. డా. గోదా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య సహాయం అందించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కళాశాలకు ఏ అవసరం వచ్చినా నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎస్సార్ కన్వీనర్ రామకృష్ణ రెడ్డి, సభ్యులు రేణుక, ప్రవీణ్, పద్మ, శ్రీలత, మాధవి, హెల్త్ క్లబ్ కన్వీనర్ సుభాషిణి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు మమత, రత్నమాల, కవిత, ఎన్‌సీసీ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల ప్రేమ.. 50 రోజులకే అంతం..

**కట్నం వేధింపులతో టెక్కీ ఆత్మహత్య!**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఐదేళ్ల పాటు ప్రేమించుకుని, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న జంట కథ విషాదాంతంగా ముగిసింది. వివాహమైన 50 రోజులకే యువతి బలవన్మరణానికి పాల్పడింది. అదనపు కట్నం కోసం భర్త వేధిస్తుండటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. ఈ దారుణ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఇషిక యాదవ్ (26), మధ్యప్రదేశ్‌కు చెందిన నీరజ్ బన్సాల్ ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఫేస్‌బుక్ ద్వారా వీరి పరిచయం మొదలైంది. ఇద్దరూ హైదరాబాద్‌లోనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యులను ఒప్పించి ఈ ఏడాది ఫిబ్రవరి 10న పాట్నాలో వివాహం చేసుకున్నారు. అనంతరం మియాపూర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. పెళ్లయిన కొన్ని రోజుల నుంచే నీరజ్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. అదనపు కట్నం కింద బంగారం, వజ్రాభరణాలు, నగదు తీసుకురావాలంటూ ఇషికను మానసికంగా వేధించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు భరించలేక బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయింది. బంధువులు గమనించి ఆమెను ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తమ కుమార్తె మృతికి





ఆమె భర్త నీరజ్ వేధింపులే కారణమని ఇషిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# అంబెడ్కర్ 135వ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ రాష్ట్ర మంత్రి సీతక్క చేతులపై
## ఏటూరు నాగారంలో ఏప్రిల్ 14న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు

### అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య



**ఏటూరునాగారం ఏప్రిల్ 02:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో వాలీబాల్ క్రీడోత్సవాలు బాబాసాహెబ్ అంబెద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ఏటూరునాగారంలో నిర్వహించే బహిరంగ సభను క్రీడల యొక్క వాల్ పోస్టర్ రాష్ట్ర మంత్రి సీతక్క ములుగు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏటూరునాగారంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంలో ఏటూరునాగారంలో భారీ బహిరంగ సభతో పాటుగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో నలుమూలల ఉండబడిన వాలీబాల్ క్రీడాకారులు ఏప్రిల్ 14 రోజున మీ యొక్క టీములతో ఏటూరునాగారంలోని వై జంక్షన్ పరిధిలోని క్రీడా మైదానంలోకి ఎంట్రీ చేసుకున్న ప్రతి టీము పూర్తిస్థాయిలో టీములతో ఏప్రిల్ 14వ తేదీ రోజున ఏటురునాగారం మైదానములో ఉండాలని కార్యనిర్వహణ కమిటీ పత్రిక ముఖంగా కోరుచున్నారు. ఏటూరునాగారంలో జరగబోయే అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీలలో ఉండవలసిన నాయకులు మేధావులు విద్యార్థులు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలివేరు అన్నమయ్య కోరడం జరిగింది. వివిధ జిల్లాలలో ఉండబడిన క్రీడాకారులు వారి యొక్క టీమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఫోన్ నెంబర్ను పత్రికా ప్రకటనలో ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఫోన్ 9492782318 నెంబర్ ద్వారా ఏప్రిల్ 12తేది వరకు ఎంట్రీ ఫీజు చెల్లించాలని కార్య నిర్వహణ కమిటీ కోరినారు.

## హనుమకొండలో మహనీయుల జయంతి ఉత్సవాలకు నూతన కమిటీ ఏర్పాటు



**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రభుత్వం అధికారికంగా ఏప్రిల్ నెలలో బాబు జగ్జీవన్ రావు, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను ఘనంగా జరపాలని నిర్ణయించారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత సామాజిక సంఘాల ప్రతినిధులు పాల్గొని, జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బండారి సురేందర్ మాదిగను ఎంపిక చేశారు. వైస్ చైర్మన్‌లుగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, స్టూడెంట్ లీడర్ కన్నం సునీల్, మాదాసి సురేష్, ఏ. రవికుమార్ నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా కునమల్ల అనిత, బుర్ర సంపూర్ణ, డి. అనిల్, బొక రాజేష్, మంద స్వరాజ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బండారి సురేందర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషిని ప్రతి మండల కేంద్రం, గ్రామంలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అలాగే జయంతి కార్యక్రమాలలో ప్రతి ఉద్యోగి, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి మండల కేంద్రంలో కరపత్రాలు, పోస్టర్లు తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, అధికారులను కోరారు. నూతన కమిటీకి దళిత సంఘాలన్నీ సహకారం అందించాలని, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, దళిత సంఘాల నాయకులు అంకేశ్వరపు రామచందర్ రావు, రేణిగుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి, పలికించింది రేవంత్ రెడ్డి: హరీశ్ రావు ట్వీట్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం వల్ల ఉపయోగంలేదని కిషన్ రెడ్డి గొంతు చించుకున్నారని ఆరోపించారు. కానీ గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలు నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధమా లేక అవివేకమా అని ప్రశ్నించారు. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం, "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం ఉంది. 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే" అని కుండబద్దలు కొట్టిందని అన్నారు. ఇది కిషన్ రెడ్డి కళ్లకు కనబడటం లేదా అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చెప్పింది మాత్రమే ఆయన చెవుల్లోకి వెళుతున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. పూటకో తీరు మాట్లాడటం రాజనీతి కాదని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని మా ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడితే, మీరు దాన్ని సమర్థించకపోగా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది మాత్రం రేవంత్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని వినిపించకపోవడం సిగ్గుచేటని హరీశ్ రావు అన్నారు.



## ఏప్రిల్‌ను "మహానీయుల మాసం"గా పాటించాలి
### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతులను పురస్కరించుకుని ఈ నెలను "మహానీయుల మాసం"గా నిర్వహించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో కెవిపిఎస్ డైరీని ఆవిష్కరించారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతులను ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కుల వివక్షత, అంటరానితనం కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చట్టాలు తీసుకువచ్చినా వాటిని కఠినంగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని విమర్శించారు. దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సరైన విధంగా వినియోగించడం లేదని, దారి మళ్లించడం వల్ల వారు ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని అన్నారు. తెలంగాణలో కూడా కుల ఆధారిత దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, చట్టాల అమలులో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల దళితులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. మహానీయుల జయంతులను కేవలం నిర్వహించడం కాకుండా వారు ఆశించిన సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఏప్రిల్ నెలను మహానీయుల మాసంగా పాటించేలా ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రేణుకుంట్ల చందర్, కులమతాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఇస్లావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం.. వాకౌట్ చేసిన వైసీపీ

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేశారు. రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. కాగా, రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టంగా మారనుంది. సభలో 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. పది పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.



## వరంగల్ రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**వరంగల్, 02 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఉదయం 9 గంటలకు విల్లా ప్రాంగణంలోని దేవాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా విష్ణుకాబ్రా, ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బేతి అశోక్ బాబు, జాయింట్ సెక్రటరీగా బలబద్ర రాము, కోశాధికారిగా హనుమంతరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు మాట్లాడుతూ, విల్లా వాసుల సమస్యల పరిష్కారం, సాధారణ వసతుల మెరుగుదల, పారదర్శక వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ, సంఘ అభివృద్ధి కోసం నిజాయితీతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల హక్కులను గౌరవిస్తూ, ఎవరి పట్ల పక్షపాతం లేకుండా సేవలు అందిస్తామని, సంఘ ఆస్తులు, నిధులు, రికార్డులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అలాగే సంఘంలో ఏకతా, సమన్వయాన్ని కాపాడుతూ శాంతి--శ్రేయస్సును పెంపొందించేందుకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సంపత్ రావు, పెంచలయ్య, అజయ్, రఘువీర్, పూర్ణచందర్, సదానందం, శ్రీనివాస్, సోమ వేణు, బేతిరాజు తదితర విల్లా వాసులు, పెద్దలు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన విల్లా యజమానులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐ కారణంగా ఉద్యోగ నష్టాలు..
### కల్వకుంట్ల కవిత కీలక సూచనలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



కృత్రిమ మేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కారణంగా చాలామంది ఉద్యోగాలు పోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. ఏఐ వల్ల జరుగుతున్న ఉద్యోగ నష్టాన్ని అధిగమించడానికి మూడంచెల ఒక ప్రత్యేక చట్టం అత్యవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఒకటి జాతీయ, రాష్ట్రస్థాయి పర్యవేక్షణ యంత్రాంగం, రెండోది సామాజిక రక్షణ, పరిశ్రమ భాగస్వామ్యం మరియు నైపుణ్యాభివద్ధి పెంచడం ద్వారా ఏఐ ఆధారిత ఉద్యోగ నష్టాన్ని అధిగమించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సూచనలతో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయానికి ట్యాగ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో చేనేతకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసే కుట్రలు చేస్తోందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆర్డర్లపై ఎంతోమంది చేనేత కార్మికులు ఆధారపడ్డారని, ఈ ప్రభుత్వం వారి పొట్ట కొట్టిందని విమర్శించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే రూ.105 కోట్ల విలువైన యూనిఫామ్‌ల ఆర్డర్ ద్వారా వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంటుందని తెలిపారు. కానీ ఈసారి ఆర్డర్ రద్దు చేయడం దారుణమని అన్నారు. సంక్షేమ శాఖలు, ఇతర డిపార్టుమెంట్లకు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన దుప్పట్లు, ఇతర దుస్తుల పంపిణీకి సంబంధించిన ఆర్డర్‌ను సైతం టెస్కోకు ఇవ్వకపోవడం కార్మికులను సంక్షోభంలోకి నెట్టివేయడమేనని ధ్వజమెత్తారు. గడువు ముగిసినప్పటికీ టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా ఆ సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తమకు కావాల్సిన ప్రైవేటు వ్యక్తులకు ఈ ఆర్డర్లను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చేనేత కార్మికులకు అన్యాయం చేసే చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధి సాధ్యం

**మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు**
**మహిళల సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబాటు**
**99 రోజుల కార్యాచరణతో సమగ్ర గ్రామాభివృద్ధి**
**ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

**ఏప్రిల్ 02, జైభీమ్ ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆమె పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణలో ప్రతి అంశం ముఖ్యమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలను ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన ఆమె, టీఎస్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామని వివరించారు.పంటల సాగులో సహజ పద్ధతులను ప్రోత్సహిస్తూ ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, పెన్షన్లు, సహాయక పరికరాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.తాగునీటి సమస్యల పరిష్కారానికి మిషన్ భగీరథ, సాగునీటి కోసం మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే అవార్డులను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సిద్ధమైన ఆవుపేడ, గోవుమూత్రం, వేపాకులు వంటి ఆర్గానిక్ పద్ధతులను వినియోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు."ఆరోగ్యమే మహాభాగ్యం" అన్న భావనతో ప్రతి ఒక్కరు జీవించాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖకి ఆకేరు వాగు పరివాహక ప్రాంతం ప్రజలు ఇసుకపై ఆధారపడి వారి కుటుంబాలు జీవిస్తున్నయని ఇందిరమ్మ ఇల్లు నేర్మిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి సకాలంలో ఇసుక అందించడానికి ఒక పాలసీ పథకాన్ని ప్రవేశపెట్టాలని మంత్రి కొండ సురేఖకి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి కలెక్టర్ సత్యసత్య శారదా దేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలుపరిచే విధంగా చేస్తానని సానుకూలంగా స్పందించారు.






# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

**ఇల్లందలో ఘనంగా వర్ధంతి వేడుకలు**
**పేదల హక్కుల కోసం పోరాడిన మహావీరుడికి నివాళులు**



**ఏప్రిల్ 02, జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

రాచరిక వ్యవస్థలో జమిందార్లు, జాగీర్దారుల అరాచకాలను తట్టుకోలేక మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మెరుగు రాజు గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్, ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్ తదితరులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలపై జరిగిన అన్యాయాలపై వీరోచితంగా పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. గెరిల్లా యుద్ధంతో గోల్కొండ కోటను జయించిన ధైర్యవంతుడు ఆయనని, బహుజనుల అభ్యున్నతికి అపార కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవిరాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్, బాలగాని రాజు గౌడ్, బత్తిని రాజబాబు గౌడ్, సట్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికతో వార్డు స్థాయిలో అభివృద్ధి దిశగా అడుగులు

**99 రోజుల కార్యక్రమంలో భాగంగా 12 వార్డుల్లో వార్డు సభలు.**
**సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన చైర్‌పర్సన్ సారంగపాణి.**



**ఏప్రిల్ 02 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం 12 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించబడ్డాయి. ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విపులంగా వివరించి, వాటి ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు సభలు కీలక వేదికలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ. సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, గుజ్జ వీర రాఘవరావు, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి తదితర కౌన్సిలర్లు వార్డు సభలను నిర్వహించారు.

# తిమ్మంపేటలో రామాలయ ప్రాంగణంలో పూజారి సురేందర్‌కు ఘనసన్మానం

**పెరిక కుల సంఘం గ్రామ అధ్యక్షులు దంతనపల్లి నరేందర్ ఆధ్వర్యంలో**



**మంగపేట,ఏప్రిల్ 02 జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంనుండి రెండవ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పాలకమండలి సభ్యునిగా,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ సమితి ప్రెసిడెంట్"కీ"శే"పూజారి లక్ష్మీనర్సయ్య కుమారుడు పూజారి సురేందర్ భద్రాచలం పాలకమండలి సభ్యునిగా ఎన్నిక అయినందుకు ఈ రోజు ,పెరిక కులము నుండి నియమితులైనందుకు హర్షించదగ్గ విషయం మన గ్రామానికి చాలా పేరు ఉంది ఇంకా ఎన్నో పదవులు చేపట్టి చాలా మంచి పనులు చేసి ఎన్నో సేవలు అందించి గ్రామానికి ఇంకా గొప్ప పేరు తీసుకురావాలని సురేందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పెరిక సంఘం గ్రామ అధ్యక్షులు దంతనపల్లి నరేందర్, ఆక సత్యనారాయణ, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి రాజేందర్, శానం నవీన్, దంతనపల్లి భద్రయ్య, శానం సత్యనారాయణ, పాపక నరేందర్, చిలకమర్రి సతీష్, ఆక వెంకట్రావు పాపక వెంకన్న,ఆక సతీష్, చిలకమర్రి శ్రీనివాస్,(చినబాబు) ఎగ్గడి అర్జున్,అల్లే సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 108 నేషనల్ ఈఎంటీ దినోత్సవం

**ఆపదలో అండగా 24/7 సేవలు**
**ప్రాణరక్షకులైన 108 సిబ్బందికి ప్రజల ఘన సత్కారం**




**ఏప్రిల్ 02, జైభీమ్ ప్రతినిధి:(వరంగల్/వర్ధన్నపేట)**

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ ప్రాణాలను కాపాడుతున్న 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను కొనియాడుతూ నేషనల్ ఈఎంటీ దినోత్సవాన్ని వర్ధన్నపేటలో ఘనంగా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో కేవలం ఒక కాల్ దూరంలోనే స్పందిస్తూ 24 గంటలూ, 7 రోజులు నిరంతరం సేవలు అందిస్తున్న 108 సిబ్బంది తమ సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా 108 ఈఎంటీ సిబ్బంది కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఇప్పటి వరకు వేలాది మంది ప్రాణాలను కాపాడిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ముందుకు కూడా ప్రజాసేవే తమ ప్రథమ కర్తవ్యం అని వారు స్పష్టం చేశారు. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, అత్యవసర వైద్య సహాయం అవసరమైన ప్రతి సందర్భంలో వేగంగా స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని 108 సిబ్బందిని అభినందించారు. ప్రాణాపాయ స్థితుల్లో అండగా నిలుస్తున్న ఈ సిబ్బంది సేవలు అమూల్యమని, వారి సేవలను గుర్తిస్తూ సమాజం తరఫున సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని 108 సిబ్బంది సేవలను కొనియాడారు. అత్యవసర వైద్య సేవల రంగంలో 108 అంబులెన్స్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

# అమరావతిపై రాజకీయ కోణంలో చూసి విమర్శలు చేయవద్దు: బీజేపీ ఎంపీ ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి అభివృద్ధి అవశ్యమని, దీనిని రాజకీయ కోణంలో చూసి విమర్శలు చేయవద్దని బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ రాజధానిగా అమరావతికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం మధ్యలో అమరావతి ఉంటుందని, పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. రాజధాని అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలకు కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందని అన్నారు. నిధులు సమకూరుస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడాన్ని మనం చూశామని, అలాగే అమరావతిని అభివృద్ధి చేయాలనే తపన ప్రధాని మోదీకి కూడా ఉందని అన్నారు. బలహీనవర్గాల రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందన్న నమ్మకం ఉందని ఆర్ కృష్ణయ్య అన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా చేయడంలో చంద్రబాబు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ రాజధాని అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. రాజధాని అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూడాలని ఆర్ కృష్ణయ్య అన్నారు.

# నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు: తెలంగాణ బీజేపీ ఎంపీ

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలంగాణ బీజేపీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరమని ఆయన అన్నారు. రాజధాని అమరావతి కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. భవ్య రాజధాని కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం అవశ్యమన్నారు. రాజధాని అవసరమని, కానీ జగన్ తన హయాంలో మూడు ముక్కలాడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రాజధాని కోసం చాలాకాలంగా పోరాడిన మహిళలకు, రైతులకు ఆయన శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. అమరావతి బిల్లు కోసం దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని నాడు పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చిందని అన్నారు.

# హనుమకొండలో తీవ్ర విషాదం..

## స్విమ్మింగ్ పూల్‌లో తల్లి, ఇద్దరు కూతుళ్ల అనుమానాస్పద మృతి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఓ తల్లి, ఆమె ఇద్దరు కుమార్తెలు స్విమ్మింగ్ పూల్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషాదకర ఘటన హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో నిన్న రాత్రి జరిగింది. పోలీసులు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే.. పున్నేలు గ్రామానికి చెందిన అజారుద్దీన్, ఫర్హత్ (26) దంపతులు. వీరికి ఉమేరా (8), ఆయేషా (6) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అజారుద్దీన్ స్థానికంగా ఓ స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నిన్న రాత్రి కుటుంబ సభ్యులంతా స్విమ్మింగ్ పూల్ వద్దకు వెళ్లారు. కాసేపటి తర్వాత ఫర్హత్, ఆమె ఇద్దరు కూతుళ్లు పూల్‌లో శవాలై తేలారు. సమాచారం అందుకున్న ఐనవోలు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఫర్హత్ ఇటీవల మూడోసారి గర్భం దాల్చిందని, ఈ విషయంపై భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కూతురు, మనవరాళ్ల మృతిపై వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో మృతురాలి తండ్రి అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



# అద్దెకు స్వస్తి.. వాటా పద్ధతిలోకి సింగిల్ స్క్రీన్ థియేటర్లు

హైదరాబాద్‌లోని పలు సింగిల్ స్క్రీన్ థియేటర్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటివరకు కొనసాగిన అద్దె విధానానికి స్వస్తి పలికి, మల్టీప్లెక్స్‌ల తరహాలో పర్సెంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాలని నిర్ణయించాయి. నగరంలోని మొత్తం 23 థియేటర్లలో శుక్రవారం నుంచే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇంతకాలం సినిమా ప్రదర్శన కోసం పంపిణీదారులు థియేటర్ల యాజమాన్యాలకు రోజువారీగా లేదా వారానికి ఇంత అని అద్దె చెల్లించేవారు. అయితే పెరిగిన నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలతో ఈ విధానం భారంగా మారిందని, థియేటర్ల మనుగడ కష్టమవుతోందని యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే పర్సెంటేజీ విధానంలోకి మారాలని నిర్ణయించాయి. కొత్త విధానం ప్రకారం, సినిమా విడుదలైన మొదటి వారం వసూళ్లలో 60 శాతం, రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం చొప్పున వాటాను డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వనున్నారు. మిగిలిన వాటాను థియేటర్ యజమానులు తీసుకుంటారు. ప్రముఖ పంపిణీదారులు సునీల్ నారంగ్, శిరీష్ రెడ్డి వంటి వారు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. అయితే, మైత్రీ మూవీ మేకర్స్‌కు చెందిన పంపిణీదారు శశిధర్ రెడ్డి ఈ కొత్త నిబంధనలకు అంగీకరించలేదని సమాచారం. ప్రస్తుతానికి 23 థియేటర్లతో ప్రారంభమైన ఈ విధానాన్ని, భవిష్యత్తులో దశలవారీగా తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లకు విస్తరించనున్నట్లు ప్రదర్శనకారులు తెలిపినట్టు ఫిల్మ్ ఛాంబర్ తన ప్రకటనలో పేర్కొంది.

# అభిమానులమంటూ ఇంటికి వచ్చి జబర్దస్త్ కొమురక్కపై దాడి





'జబర్దస్త్' షోలో కొమురక్కగా సుపరిచితుడైన కుమార్ పై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. అభిమానులమని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి, ఆయనపై కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొమురక్క (కుమార్) ఇంట్లో గతంలో చోరీకి గురైన బంగారం విషయంలో తన అసిస్టెంట్ శ్రీనాథ్‌ను నిలదీశారు. చోరీ చేసినట్లు అంగీకరించిన శ్రీనాథ్.. బంగారం తిరిగి ఇస్తానని చెప్పాడు. అయితే, ఆ మాట నిలబెట్టుకోకపోవడంతో రెండు రోజుల క్రితం కుమార్ అతడిని గట్టిగా మందలించారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న శ్రీనాథ్, తన స్నేహితులకు చెప్పి అతడిపై దాడికి ప్లాన్ చేశాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో శ్రీనాథ్ తన స్నేహితులు 8 మందితో బైక్‌లపై కొమురక్క ఇంటికి వచ్చారు. తాము అభిమానులమని, ఫొటోలు దిగాలని కోరడంతో ఆయన వారిని లోపలికి అనుమతించారు. లోపలికి వెళ్లగానే, "మా శ్రీనాథ్‌ను ఎందుకు తిట్టావు?" అంటూ వాగ్వాదానికి దిగి దాడి చేశారు. నిందితుల్లో ఒకరు రాయితో దాడి చేయబోగా కొమురక్క సోదరుడు యాదయ్య అడ్డుకున్నారు. దీంతో దుండగులు యాదయ్యతో పాటు అడ్డువచ్చిన స్థానికుడిపైనా దాడికి దిగారు. కర్రతో కొట్టడంతో కొమురక్క కుడి చేతికి తీవ్ర గాయమైంది. గ్రామస్థులు గుమికూడటంతో నిందితులు తమ బైక్‌ను అక్కడే వదిలి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు బాలానగర్ ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి, దాడికి పాల్పడిన 8 మందిని బుధవారం అరెస్టు చేశారు. పాత కక్షల కారణంగానే ఈ దాడి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

# కేరళ గడ్డపై గాన గంధర్వుడు..

## పాలక్కాడ్‌లో ఎస్పీబీ విగ్రహావిష్కరణ

గాన గంధర్వుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. సంగీతానికి భాషతో సంబంధం లేదని నిరూపిస్తూ, కేరళ గడ్డపై ఆయన భారీ విగ్రహం కొలువుదీరింది. పాలక్కాడ్‌లోని వీటీ భట్ట తిరిప్పాడ్ కల్చరల్ సెంటర్‌లో ఎస్పీబీ 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు, ప్రముఖులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలు కుమారుడు ఎస్పీ చరణ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గాయకులు మనో, చిత్ర, హరిహరన్, సుజాత మోహన్, విజయ్ ఏసుదాస్ సహా పలువురు సినీ సంగీత ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 'సంగీత మేఘం' పేరిట ఓ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి, తమ గానంతో బాలుకు స్వర నివాళి అర్పించారు. ప్రముఖ శిల్పి ఉన్ని కణయ్ ఈ విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. గతంలో హైదరాబాద్‌లో ఎస్పీబీ విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రాంతీయ వాదాలతో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, తెలుగు రాష్ట్రాలకు భిన్నంగా పరాయి రాష్ట్రమైన కేరళలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా బాలు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆయన కీర్తికి దక్కిన నిజమైన గౌరవమని సంగీత ప్రియులు అభిప్రాయపడుతున్నారు.




# సోనాలి బింద్రేపై భూ కబ్జా ఆరోపణలు..

## బ్లాక్ మెయిల్ కోసమేనంటూ నటి ఫైర్!

బాలీవుడ్ నటి సోనాలి బింద్రే భూ వివాదంలో చిక్కుకున్నారు. పూణె జిల్లా లోనావాలా సమీపంలో తన భూమిని సోనాలి కబ్జా చేశారంటూ స్థానిక రైతు ఒకరు పోలీసులను ఆశ్రయించారు. ఈ వార్తలు మీడియాలో రావడంతో సోనాలి బృందం వెంటనే స్పందించి, ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఇదంతా బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నమేనని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే.. లోనావాలాలో సోనాలి బింద్రేకున్న ఆస్తి పక్కనే తన పొలం ఉందని, ఆమె తన భూమిలోకి చొరబడి కంచె వేసుకున్నారని రైతు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రశ్నించేందుకు వెళ్లగా తనను బెదిరించారని కూడా ఆయన ఆరోపించారు. దీనిపై స్థానిక పోలీసులతో పాటు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ ఆరోపణలపై సోనాలి బింద్రే తరఫు న్యాయవాదులు ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఆ భూమిని తాము నిబంధనలకు అనుగుణంగా, చట్టబద్ధంగా కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. తాము ఎవరి భూమినీ ఆక్రమించలేదని, భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. కేవలం సెలబ్రిటీ అయినందున, డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశంతోనే ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని సోనాలి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదుపై పూణె గ్రామీణ పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూసర్వే నిర్వహించాలని నిర్ణయించారు. సర్వే పూర్తయితేనే భూమి ఆక్రమణకు గురైందా? లేదా? అనే విషయంపై స్పష్టత వస్తుందని అధికారులు వెల్లడించారు.